RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

10 అక్టోబర్ 2022

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :222

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## మునుగోడులో కార్లు, బైకులు
## పంచే ప్రయత్నం చేస్తున్రు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ దొడ్డిదారిన గెలిచే ప్రయత్నం చేస్తోందని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. ఓట్ల కోసం బీజేపీ డబ్బు పంచడంతో పాటు 2వేల కార్లు, 2వేల బైకులు కొనిచ్చే ప్రయత్నంలో ఉందని ఆరోపించారు. తమ పార్టీ నాయకులకు కొనేందుకు సైతం వారు ప్రయత్నిస్తున్నారని హరీష్ రావు విమర్శించారు. బైకులు, కార్లు ఎక్కడి నుంచి తెస్తున్నారో ఆరా తీస్తున్నామని, వివరాలు అందిన వెంటనే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. మోటర్లు ఇస్తామంటున్న బీజేపీ నేతలు తర్వాత బావుల దగ్గర మీటర్లు పెడతారని అందుకే మునుగోడు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని హరీష్ రావు సూచించారు. ఈ ఉప ఎన్నిక మునుగోడు ప్రజల ఆత్మ గౌరవానికి పరీక్ష అని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా.. బీజేపీ చెప్పుకునేందుకు ఒక్క స్కీం కూడా లేదని అన్నారు. డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం, ప్రభుత్వ సంస్థల్ని అమ్మి దేశం ఆగం చేయడం తప్ప బీజేపీ చేసిందేంలేదని హరీష్ రావు విమర్శించారు. అగ్నిపథ్ స్కీంతో సైనికుల ఉసురు పోసుకుంటోందని మండిపడ్డారు. మునుగోడులో గెలిచేది రాజగోపాల్ ధనమా లేక ప్రజాస్వామ్యమా అని హరీష్ ప్రశ్నించారు. టీఆర్ఎస్ ను ఎదుర్కోలేకే క్షుద్రపూజలు, మంత్రతంత్రాల పేరుతో విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం



వ్యక్తం చేశారు. బెనారస్ యూనివర్సిటీలో భూత వైద్యంలో సర్టిఫికెట్ కోర్సు ప్రవేశపెట్టిన ఘనత బీజేపీకే చెల్లిందన్న హరీష్.. బండి సంజయ్ రూ.50వేల ఫీజు కట్టి ఆ కోర్సులో చేరితే బాగుంటుందని చురకలంటిచారు.

## ఒక్క ఆడపిల్లను ఓడించేందుకు
## ఇంత మందా?



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్ కు మహిళలంటే చిన్నచూ పని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం ఫస్ట్ టర్మ్ లో ఒక్క మహిళను కూడా మంత్రి వర్గంలోకి తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న మునుగోడు ఆడబిడ్డ పాల్వాయి స్రవంతిని గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. " మునుగోడులో కాంగ్రెస్ కార్యకర్తలను ఎవరైనా భయపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోం.. వెంబడి పడి తరమాల్సి వస్తది" అని హెచ్చరించారు. అమ్ముడుపోయిన సన్నాసులకు గుణపాఠం చెప్పాలన్నారు. ' టీఆర్ఎస్ లో కేసీఆర్, కేటీఆర్ , హరీష్ రావు ఒక్కొక్క రు ఒక్కో ఊరు పంచుకుంటున్నారు. బీజేపీ వైపు ఢిల్లీ నుంచి పెద్ద పెద్దోళ్ళు దిగిండ్రు. ఒక్క ఆడపిల్లను ఓడించేందుకు ఇంత మందా?" అని రేవంత్ ప్రశ్నించారు. " ఢిల్లీ వాడు వచ్చినా.. గజ్వేల్ తాగుబోతులు వచ్చినా మునుగోడు ప్రజల ముందు

వివరాలు 2లో..

## కేసీఆర్.. డబ్బు సంచులతో
## బీజేపీని అడ్డుకోలేవు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేసీఆర్ జిల్లాగా పేరొందిన మెదక్ లో భవిష్యత్తులో టీఆర్ఎస్ గల్లంతవడం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. డబ్బు సంచులతో కేసీఆర్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణలో బీజేపీ బలోపేతాన్ని ఆపలేరని పేర్కొన్నారు. కేసీఆర్.. కేసీఆర్ కొడుకు.. అల్లుడు స్వయంగా ముగ్గురు నాయకత్వం వహించిన గడ్డ మీద రఘునందన్ ను గెలిపించి చెంప ఛెల్లుమనిపించిన ఘనత మెదక్ ప్రజలదని వ్యాఖ్యానించారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో నిర్వహించిన బీజేపీ సభలో ఆయన మాట్లాడారు.

కేసీఆర్ అడ్రస్ గల్లంతు చేసేదాకా బీజేపీ పోరాటం ఆగదని ఈటల స్పష్టం చేశారు. " కేసీఆర్ దమ్ముంటే కొట్లాడు.. వక్రమార్గాల ద్వారా డబ్బు సంచుల ద్వారా ఇతర పార్టీలను నిలువరించాలని భావిస్తే నీ జేజమ్మ వల్ల కూడా కాదు" అని కామెంట్ చేశారు. "హుజూరాబాద్ ప్రజలు కేసీఆర్ కు కర్రు కాల్చి వాత పెట్టారు. మునుగోడులో కూడా అదే జరగబోతోంది. అక్కడి ప్రజలు బీజేపీ వైపే ఉంటారు" అని పేర్కొన్నారు. " సీఎం కేసీఆర్ ఫామ్ హౌజ్ కు పోయినా కలవడు.. ప్రగతి భవన్ లోనూ కలవడు.. అలాంటి వ్యక్తిని ఓడించాలనే కసితో తెలంగాణ ప్రజలు ఉన్నారు" అని ఈటల చెప్పారు.

## కేసీఆర్ గడీల పాలనను బద్దలు కొడతాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్ రాష్ట్రానికి అధ్రీష్ పురిలా తయారయ్యాడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. జిల్లాలోని నర్సాపూర్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ తో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ సహా పలువురు టీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో టీఆర్ఎస్ లో చేరారు. అనంతరం మాట్లాడిన బండి సంజయ్ కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం దివాళా తీసిందన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలిచ్చే

వివరాలు 2లో..

## ఒక్క రూపాయి కూడా
## ఇయ్యని ప్రభుత్వమెందుకు ?



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** యాదాద్రి భువనగిరి జిల్లా : గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెల్చిన 12 మంది ఎమ్మెల్యేలను గంపగుత్తగా కొన్నదెవరని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. డజను మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొని.. ప్రతిపక్షం లేకుండా చేయడం ద్వారా కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మండిపడ్డారు. మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపూర్ మండలం

వివరాలు 2లో..



## రాష్ట్రానికి ఎల్లో అలర్ట్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రానికి మరో ఐదు రోజులకు వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ ఇచ్చింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు రాష్ట్రంలో వారం రోజులుగా వర్షాలు పడుతూనే ఉన్నాయి. దీంతో పంటలు దెబ్బతింటాయన్న ఆందోళనలో రైతులు ఉన్నారు. పొద్దంతా ఎండ దంచికొట్టి.. సాయంత్రానికి ఒక్కసారిగా వెదర్ ఛేంజ్ అయి భారీ వర్షం పడుతుంది. వారం రోజులుగా రాష్ట్రంలో డిఫరెంట్ వెదర్ కొనసాగుతోంది. ఇవాళ కూడా పొద్దంతా ఎండ కొట్టి సాయంత్రానికి వాతావరణం చల్లబడింది. వరంగల్, హనుమకొండలో తేలికపాటి మోస్తరు వర్షం కురిసింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో మోస్తరు వాన పడింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడ్డాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో

వివరాలు 2లో..

## ఎంపీల పార్టీ మార్పుపై కేటీఆర్ వి రాజకీయ జిమ్మిక్కులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ ఎంపీలు పార్టీ మారుతున్నట్లు కేటీఆర్ చేసిన ప్రకటన ఓ రాజకీయ జిమ్మిక్కు అని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయంగా లబ్ది పొందాలని చూడడం హుందా అనిపించుకోదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు ముగ్గురు ఎంపీలుండగా... అందులో ఒకరు పీసీసీ ప్రెసిడెంట్, మరొకరు మాజీ పీసీసీ ప్రెసిడెంట్ అని తెలిపారు. ఇక మిగిలింది తానేనని వెంకట్ రెడ్డి చెప్పారు. తమను రాజకీయంగా టార్గెట్ చేసిన కేటీఆర్... ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక రెండు రోజుల క్రితం మీడియాతో మాట్లాడిన కేటీఆర్... రాష్ట్రానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ ఎంపీలు పార్టీ మారుతున్నారని చెప్పారు. అయితే

వివరాలు 2లో..

## టీఆర్ఎస్ లో తండ్రీ కొడుకులు మాత్రమే అధ్యక్షులైతరు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** అత్యంత వెనుకబడిన వర్గాలు రాజకీయంగా అత్యున్నత స్థానాలకు ఎదగడమనేది బీజేపీలోనే సాధ్యమవుతుందని ఎంపీ , పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. టీఆర్ఎస్ లో వెనుకబడిన వర్గాల వారు అధ్యక్షులు కాలేరని.. తండ్రీ కొడుకులు మాత్రమే అధ్యక్షులవుతారని చెప్పారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లింగారెడ్డిగూడెంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. మునుగోడులో బీజేపీని గెలిపిస్తే రాష్ట్రంలో కుటుంబ పాలనను అంతమొందించొచ్చని తెలిపారు. ఉపఎన్నికల్లో బీజేపీకి ఓటువేసి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. " గొర్రెల పంపిణీ పేరుతో గొల్ల కురుమలను కేసీఆర్ మోసం చేస్తున్నారు. గొర్రెల పంపిణీ నగదును ఇంకా ఎందుకు బదిలీ చేయడం లేదు" అని లక్ష్మణ్ ప్రశ్నించారు.





## బండి సంజయ్ నల్ల పిల్లుల వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తాంత్రికుడి సలహాతో కేసీఆర్ ఫాంహౌజ్ లో నల్ల పిల్లులతో క్షుద్ర పూజలు చేస్తున్నారన్న బండి సంజయ్ వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కొంతమంది తాము చెప్పుకోడానికి ఏం లేక నల్లపిల్లులు, తాంత్రికులు అంటూ ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి మీరేం (కేంద్ర ప్రభుత్వం) చేశారో చెప్పడానికి ఏం లేదు కాబట్టే ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది జీరో అంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. పిచ్చోడి చేతిలో రాయి లవంగం చేతిలో బీజేపీ అంటూ విమర్శించారు. ఇక.. అంతకు ముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.. సీఎం కేసీఆర్ పై సంచలన

వివరాలు 2లో..

# ఒక్క రూపాయి కూడా ఇయ్యని ప్రభుత్వమెందుకు ?

-మొదటి పేజి తరువాయి

పుట్టపాక లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. "మూడున్నర ఏళ్లు నేను అసెంబ్లీలో మాట్లాడాను. మునుగోడు నియోజకవర్గ ప్రజల సమస్యలన్నీ ప్రభుత్వానికి చెప్పాను. ఒక్క మాట కూడా వినలే.. ఒక్క రూపాయి కూడా ఇయ్యలె. మరి ఈ ప్రభుత్వం ఎవరి కోసం ?" అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు సీఎం కేసీఆర్ కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. "ఇలాంటి పరిస్థితుల్లో భయపడి ఇంట్లో కూర్చోవాల్నా ? రాజీనామా చేసి పోరాటం చేయాల్నా?" అని ప్రజలను అడిగారు. ప్రజల అభీష్టం మేరకు తాను కేసీఆర్ సర్కారుపై పోరాటానికి దిగానని, అందుకే ఈ ఉప ఎన్నిక వచ్చిందని చెప్పారు.

# ఎంపీల పార్టీ మార్పుపై కేటీఆర్ వి రాజకీయ జిమ్మిక్కులు

-మొదటి పేజి తరువాయి

కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్ నాయకులు ఆయనను తీవ్రంగా విమర్శించారు. కేటీఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వారంతా మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంపీలుగా ఉన్నారు.

# కేసీఆర్ గడీల పాలనను బద్దలు కొడతాం

-మొదటి పేజి తరువాయి

పరిస్థితి లేదని ఆరోపించారు. అబద్ధాలతో కేసీఆర్ పబ్బం గడుపుతున్నారని, ఆయన ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. లక్షా ఎకరాలకు నీళ్లు ఇస్తా అని చెప్పిన కేసీఆర్... ఇప్పటి వరకు ఎన్ని ఎకరాలకు నీళ్లు అందించిండో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పేరుతో కేసీఆర్ కొత్త నాటకానికి తెర లేపారన్న సంజయ్... రాష్ట్రానికి ఏం చేయలేనోడు దేశానికి చేస్తాడా అని నిలదీశారు. రైతు బంధు ఇచ్చి... రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలను కట్ చేశారని ఫైర్ అయ్యారు. రాష్ట్ర రైతులను ఆదుకోని కేసీఆర్ పంజాబ్ రైతులకు మూడు లక్షలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ పాలన లో స్థానికులకు ఉద్యోగాలు రాలేదు... కానీ ఆయన కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎన్ని పీడీ యాక్టులు పెట్టినా బీజేపీ భయపడబోదన్న సంజయ్.. కేసీఆర్ ను ఓడగొట్టేది తామేనని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ గడీల పాలనను బద్దలు కొడతామని, ఇందుకు ప్రజలు బీజేపీకి సహకరించాలని బండి సంజయ్ కోరారు.

# రాష్ట్రానికి ఎల్లో అలర్ట్

-మొదటి పేజి తరువాయి

వర్షంతో జనం అవస్థలు పడ్డారు. హుజురాబాద్, శంకరపట్నం మండలాల్లో ఉరుములతో మోస్తరు వర్షం పడింది. కుమ్రం భీం జిల్లా కౌటాల మండలంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురవడంతో జనం ఇళ్లలో నుంచి బయటికి రాలేకపోయారు. కాగజ్ నగర్ మండలంలో మోస్తరు వర్షం కురిసింది. మరోవైపు ఈ నెల 14 వరకు రాష్ట్రానికి వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ , వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది. రేపు, ఎల్లుండి చాలా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో.. గురువారం నుంచి శుక్రవారం వరకు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ఒక్క ఆడపిల్లను ఓడించేందుకు ఇంత మందా?

-మొదటి పేజి తరువాయి

బలాదూరే" అని వ్యాఖ్యా నించారు. "కాంగ్రెస్ ను చంపాలని రాజగోపాల్ రెడ్డి అంటుండు. నిన్ను ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిపించినందుకా?నీకు ప్రజల్లో విలువను పెంచినందుకా కాంగ్రెస్ ను చంపాలనుకుంటున్నావ్.. రాజగోపాల్ రెడ్డి సమాధానం చెప్పాలి" అని పేర్కొన్నారు. చౌటుప్పల్ మండలంలోని దేవులమ్మ నాగారం, పీపల్ పహాడ్, ఎనగండ్ల తండా, అల్లపురం, జైకేసారం, నేలపట్ల గ్రామాల మీదుగా రేవంత్, ఉత్తమ్ కుమార్ ల ఎన్నికల ప్రచారం కొనసాగింది. కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి పాల్గొన్నారు.

# బండి సంజయ్ నల్ల పిల్లుల వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్

-మొదటి పేజి తరువాయి

ఆరోపణలు చేశారు. ఓ తాంత్రికుడి సలహా మేరకు ఫాంహౌజ్ లో కేసీఆర్ నల్ల పిల్లులతో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారన్నారు. పార్టీ పేరును కూడా టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా మార్చింది అందులో భాగమేనని ఆరోపించారు. కేసీఆర్ క్షుద్ర పూజల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని స్వామిజీలు, వేద పండితులను బండి సంజయ్ కోరారు.

# కేంద్రం, రాజగోపాల్ మధ్య క్విడ్ ప్రో కో ఆరోపణలు.. ఈసీకి టీఆర్ఎస్ ఫిర్యాదు



మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ కమిషన్?కు ఫిర్యాదు చేసింది. కేంద్రం, రాజగోపాల్ మధ్య క్విడ్ ప్రో కో జరిగిందని అందులో ప్రస్తావించింది. బీజేపీలో చేరేందుకు ప్రతిఫలంగా ఆయన కేంద్రం నుంచి రూ.18 వేల కోట్ల కాంట్రాక్టులు పొందినట్లు టీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ భరత్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్?కు కంప్లైంట్ చేశారు. ఓ టీవీ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా ఆరు నెలల క్రితం తమ కంపెనీకి రూ.18వేల కోట్ల విలువైన కాంట్రాక్టు దక్కిన విషయాన్ని ప్రస్తావించారని చెప్పారు. ఓపెన్ బిడ్డింగ్?లో కాంట్రాంక్ట్ దక్కిందని చెప్పిన ఆ ఇంటర్వ్యూ లింకును ఫిర్యాదుతో జత చేశారు. ఈ అంశంపై ఎలక్షన్ కమిషన్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకోండి**

పార్టీలో చేరేందుకు కేంద్రం నుంచి కాంట్రాక్టులు తీసుకోవడం అనైతికమే కాకుండా ఐపీసీ, అవినీతి నిరోధకచట్టం ప్రకారం శిక్షార్హమని టీఆర్ఎస్ కంప్లైంట్ కాపీలో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ రాజగోపాల్ రెడ్డి, కేంద్రం మధ్య జరిగిన క్విడ్ ప్రోకో వ్యవహారంపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ చేపట్టాలని కోరింది. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో రాజగోపాల్ రెడ్డి పోటీ చేయకుండా నిషేధించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని సీఈసీని కోరింది.

**కేటీఆర్కు రాజగోపాల్ సవాల్**

ఓ ఛానల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరు నెలల క్రితం తమ కంపెనీకి రూ.18వేల కోట్ల విలువైన కాంట్రాక్టు దక్కిందని చెప్పారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ గా మారడంతో మంత్రి కేటీఆర్ దాన్ని ట్విట్టర్?లో పోస్టు చేశారు. రూ.18వేల కోట్ల కాంట్రాక్టు దక్కినందుకే రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారని, ఇది క్విడ్ ప్రో కో కాక మరేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. మంత్రి వ్యాఖ్యలపై స్పందించిన రాజగోపాల్ రెడ్డి 24గంటల్లో తనపై చేసిన ఆరోపణలు నిరూపించకపోతే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ క్రమంలోనే తాజాగా టీఆర్ఎస్ పార్టీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది.

# బీఆర్ఎస్ కు ఈసీ ఆమోదంపై ఢిల్లీ హైకోర్టుకు

- టీఆర్ఎస్ కు వ్యతిరేకంగా దాఖలైన కేసు తేల్చే వరకు ఆమోదించొద్దని డిమాండ్
- గులాబీ కూలీ పేరుతో టీఆర్ఎస్ నేతల వసూళ్లపై లోగడ రేవంత్ పిటిషన్
- ఈ కేసులో తీర్పుతో టీఆర్ఎస్ గుర్తింపు కోల్పోతుందున్న పీసీసీ చీఫ్



టీఆర్ఎస్ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్చాలని కోరుతూ పెట్టుకున్న దరఖాస్తుపై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా గుర్తించకుండా అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని ఆయన ప్రకటించారు. టీఆర్ఎస్ కు వ్యతిరేకంగా తాను దాఖలు చేసిన పిటిషన్ పై తేల్చే వరకు పార్టీ పేరును మార్చకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరనున్నట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా టీఆర్ఎస్ నేతలు పార్టీ కోసం నిధులు వసూలు చేశారని, టీఆర్ఎస్ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ లోగడ రేవంత్ రెడ్డి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. "2018లో నేను దాఖలు చేసిన కేసులో కోర్టు తీర్పు ఇస్తే టీఆర్ఎస్ తన గుర్తింపును కోల్పోతుంది. 'గులాబీ కూలీ' పేరుతో టీఆర్ఎస్ నేతలు వందలాది కోట్ల రూపాయలను వసూలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నిధుల వసూళ్లలో పాల్గొంటే వారు నేరానికి పాల్పడినట్టే అవుతుంది. ఇది లంచం తీసుకోవడంతో సమానం"అని రేవంత్ రెడ్డి చెప్పారు. గులాబీ కూలీ పేరుతో నిధుల వసూళ్ల అంశాన్ని పరిశీలించాలని ఈసీని ఢిల్లీ హైకోర్టు కోరినా, ఎటువంటి చర్య లేదని రేవంత్ రెడ్డి ఆక్షేపణ వ్యక్తం చేశారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రత్యర్థులుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు.

# రోళ్ల వాగు నిర్మాణంలో జాప్యం, సాంకేతిక లోపం మానవ తప్పిదమే



జగిత్యాల జిల్లా : రోళ్ల వాగు నిర్మాణంలో జాప్యం, సాంకేతిక లోపం మానవ తప్పిదమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రోళ్ల వాగు, అర గుండాల ప్రాజెక్టు నుండి కోట్లాది విలువైన మత్స్యసంపద వరద పాలైందని ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేసిందని చెప్పారు. రోళ్ల వాగు నిర్మాణ వ్యయం రూ.60 కోట్ల నుండి 130 కోట్ల వరకూ పెరిగిందన్నారు. బీర్పూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కామెంట్స్ చేశారు.

**రాష్ట్ర ప్రభుత్వానికి ప్రశ్నల వర్షం**

- అన్ని రాయితీలు నిలిపివేసి రైతుబంధు ఇవ్వడం తెలంగాణ మోడలా..? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిలిపి వేయడం తెలంగాణ మోడలా..? అని ప్రశ్నించారు.
- ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోతే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించకపోవడం తెలంగాణ మోడలా..? అని ప్రశ్నించారు.
- విత్తన రాయితీ తొలగించడం, పంట రుణ రాయితీ నిలిపివేయడం తెలంగాణ మోడలా..?
- దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాల రాయితీ తొలగించడం తెలంగాణ మోడలా..?
- పంటల బీమా పథకం అమలు చేయకపోవడం తెలంగాణ మోడలా..? అన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.

# ములాయం ఆరోగ్య పరిస్థితి మరింత విషమం

- గురుగ్రామ్ మేదాంత ఆసుపత్రిలో ములాయం
- ఐసీయూలో ప్రాణాధార ఔషధాలతో చికిత్స
- ఆగస్టు 22 నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధనేత



ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ములాయం సింగ్ యాదవ్ (82) ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా మారింది. గురుగ్రామ్ లోని మేదాంత ఆసుపత్రిలో ములాయంకు ఐసీయూలో చికిత్స జరుగుతోంది. ఆయనకు ప్రాణాధార ఔషధాలు వాడుతున్నామని డాక్టర్లు తెలిపారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స జరుగుతున్నట్టు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ములాయం ఆగస్టు 22 నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో ఐసీయూకి తరలించారు. కాగా, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఈ సాయంత్రం ములాయం తనయుడు అఖిలేశ్ యాదవ్ తో మాట్లాడారు. ములాయం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ములాయం కోసం దేవుడ్ని ప్రార్థిస్తున్నట్టు చంద్రబాబు ట్విట్టర్ లో తెలిపారు.

# మాన్యశ్రీ కాన్షిరామ్ కు నివాళులర్పించిన : గాంధీనగర్ యూత్ అసోసియేషన్......



(మేడ్చల్ జిల్లా /శుభ తెలంగాణ) కాప్రా సర్కిల్ పరిధిలోని గాంధీనగర్ కమ్యూనిటీ హాల్ లో బి ఎస్ పి వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరామ్ వర్ధంతి నిర్వహించి నివాళులర్పించిన గాంధీనగర్ యూత్ అసోసియేషన్.ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు మాట్లాడుతూ మాన్య శ్రీ కాన్షిరామ్ పంజాబ్ రాష్ట్రములో జన్మించి మహారాష్ట్ర లో శాస్త్రవేత్తగా జీవనం కొనసాగిస్తున్న సమయంలో బాబా సాహెబ్ డా బి ఆర్ అంబెడ్కర్ రచించిన కుల నిర్మూలన పుస్తకం ద్వారా ప్రభావితులై బహుజనులకు, పీడిత వెనుకబడిన కులాలు,అంటరాని కులాలు తెగలకు రాజ్యాధికారమే నిజమైన స్వాతంత్ర్యం అని భావించి 1971లో ఆల్ ఇండియా బాక్వర్డ్ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (%దీూవీజజుఖీ%),1984 లో బి ఎస్ పి పార్టీని స్థాపించారు. నాలుగు రాష్ట్రాలలో 4500కి .మీ సైకిల్ యాత్ర చేసి" ఓట్ హమారా సీట్ తుమ్హారా నహిచలేగా"అనినినాదిస్తూ బహుజనులకు రాజ్యాధికార కాంక్షను రగిలించి 1996 లో ఉత్తర ప్రదేశ్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బెహన్ జి మాయావతి ని ముఖ్యమంత్రిని చేశారు."చెంచాయుగం" అను పుస్తకం వ్రాసి స్వార్ధ రాజకీయనాయకులను విమర్శించడానికి వెనుకాడలేదు.తన 72వ ఏట న్యూఢిల్లీ లో 09/10/2006న మహోద్యమ యోధులు మాన్యర్ కాన్షిరాం గారు నిర్యాణం చెందారని, దేశరాజకీయాలను ప్రభావితం చేసిన మహనీయుని స్మరిస్తూ నివాళులర్పించిన గాంధీనగర్ యూత్ అసోసియేషన్.ఈ కార్యక్రమం లో గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ , సభ్యులు జి కృష్ణ , రాజు , హరి , గౌతమ్ , సాయి ప్రణయ్(సన్నీ), మహేష్ , బన్నీ తదితరులు పాలొన్నారు.

# మానసిక ఆరోగ్యంతో ప్రశాంతమైన జీవనం : బి ఎల్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి



(శుభ తెలంగాణ/కుషాయిగూడ ) మానసిక ఆరోగ్యం తోనే మానవ సమాజం ప్రశాంతమైన టాపిక్ ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించడం జరుగుతుందని బి ఎల్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాధిక చౌరస్తాలోని మై ఆర్థో క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఏఎస్ రావు నగర్ నుంచి కీసర వరకు సైక్లింగ్ కార్యక్రమం నిర్వహించబడినది.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ను పరిష్కరించుకొని ఏర్పాటుచేసిన సైకిల్ ర్యాలీని జండా ఊపి బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలలో మానసిక అనారోగ్యం పట్ల ప్రజలలో అవగాహనను తీసుకురావడానికి సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. సైక్లింగ్ ర్యాలీలో పాల్గొన్న వారికి బి ఎల్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి తోపాటు డాక్టర్ విక్రమ్ గౌడ్, కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, నాగార్జున, బైరి రామచందర్ గౌడ్ ల చేతుల మీదుగా సర్టిఫికెట్ల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ ట్రస్టు ప్రతినిధులు నేమూరి మహేష్ గౌడ్, నవీన్ గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో నూతనంగా నిర్మించే బస్ టెర్మినల్ పనులు ప్రారంభం

- 45 రోజుల్లో నూతన బస్ టెర్మినార్
- ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఆటో నగర్ హరిణా వనస్థలి నుంచి సిఆర్ఐడిఏ అంతర్జాతీయ స్థాయిలో నూతనంగా నిర్మించే బస్ టెర్మినల్ పనుల్లో భాగంగా ఆదివారం రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఆర్ అండ్ బి, హెచ్ఎండిఏ,జిహెచ్ఎంసి, అటవీ శాఖ అధికారులచే కలిసి ఆ ప్రదేశంలో పర్యటించారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు.అన్ని శాఖల అధికారులు ఒకరినొకరు సమన్వయం చేసుకుంటూ పనులు చేయాలని సూచించారు.గత 18 నెలల క్రితమే ఈ బస్ టెర్మినల్ శంకుస్థాపన కావాల్సి ఉండే కానీ ఇతర పార్టీల నాయకులు వల్ల సహకరించకపోవడం వల్ల కొంతమేర ఆలస్యం జరిగిందన్నారు.ప్రతిపక్షాలు అభివృద్ధిని కొన్ని రోజులు మాత్రమే అడ్డుకోగలరు కానీ శాశ్వతంగా కాదు.చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయి చివరి అకంలో ఉంది. ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వారు సూచించిన ప్లాన్ ప్రకారం హెచ్ఎండిఏ అధికారులు పనులు ప్రారంభం చేయాలని కోరారు. జిహెచ్ఎంసి సిబ్బంది కూడా రోడ్డు మీద అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని సూచించారు.మరో 45 రోజుల్లో బస్ టెర్మినల్ పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని తెలిపారు.అన్ని శాఖల అధికారులు ఒకరినొకరు పనుల విషయంలో సమన్వయం పాటిస్తూ జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ పద్మ,వెంకట్ ఆర్ అండ్ బి అధికారులు సంతోష్ రెడ్డి,ఎల్.బి.నగర్ సర్కిల్ కమిషనర్ మారుతి దివాకర్,అటవీశాఖ అధికారులు విష్ణువర్ధన్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,చెన్నగొని శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్,జగదీష్ యాదవ్,గుడాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చిక్ పెట్ దొన్నె బిర్యాని హౌస్ ను ప్రారంబోత్సవం

- మాజీ స్పీకర్ మధుసూదనాచారి
- మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్



బి.యన్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు లో నిర్వాహకులు సాయి లక్ష్మీకాంత్ ఏర్పాటుచేసిన చిక్ పెట్ దొన్నే బిర్యాని హౌస్ ను ఆదివారం రోజున బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్, శాసనమండలి సభ్యులు మధుసూదన చారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్,అభినవ్,సాయి గణేష్,మైసూరా రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు



**- ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్**

ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ వాల్మీకి నగర్ కాలనీ లో ఆదివారం రోజు రామాయణ మహాకావ్యం రచయిత వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు మేతర్ సమాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరై ఉత్సవాలను ప్రారంభించారు.అనంతరం నిర్వాహకులు లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రాజుపాల్ సింగ్, ధర్మేందర్,జోగేందర్, సురేందర్,లోకేష్,సంజయ్, గణేష్,శివరాజ్,ముఖేష్, ఆకాష్,సునీల్ పాల్, సుభాష్,హరి నారాయణ సింగ్,పూనమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాని పరామర్శ

జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామవరం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి , ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు గారి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాని పరామర్శ. కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకురాలు ఇటుకల మల్లమ్మ గారు మృతిచెందగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 kg ల రైస్ బ్యాగ్ ను అందించిన...

☛బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు
సిందే రామోజీ
☛స్థానిక సర్పంచ్
మందుల శిరీష్-మల్లేష్
☛ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ ఛైర్మన్
☛ మేటి సోమరములు

ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రణధీర్ ,ముఖ్య నాయకులు, ఆంజనేయులు, సురేష్,మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# అవసరార్థులకు చేయూతనివ్వాలి

- డీఈవో అబ్దుల్ హై
- అవసరార్థులకు చేయూతనివ్వాలని డీఈఓ అబ్దుల్ హై అన్నారు.

జిల్లాలోని పలు ఆదర్శ, కస్తూర్బా, గురుకుల పాఠశాలలో వంట కార్మికులుగా పనిచేస్తున్న పలువురికి ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆప్రాన్లు ఉచితంగా అందజేశారు. గ్లోబల్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు డాక్టర్ చిరంజీవి, మౌనికల సహకారంతో సమకూర్చిన ఆప్రాన్లను ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమలతో కలిసి డీఈఓ అబ్దుల్ హై అందజేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....**

విద్యా సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు తోచిన సాయం అందించడం గర్వకారణమని తెలిపారు. విద్యాసంస్థలు ప్రగతి బాటలో నడవడానికి కార్మికుల తోడ్పాటు ఎనలేనిదని తెలిపారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు తోడ్పాటు అందించేందుకు స్థానికులు ముందుకు రావాలని కోరారు. ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని గుర్తు చేశారు. ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల సేవా నిరతిని డీఈవో ప్రశంసించారు. కార్యక్రమంలో ఏసీజీఈ రాములు, జి సి డి ఓ విజయ కుమారి, కస్తూర్బా పాఠశాలల ప్రత్యేక అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి లో 10/10 సాధించిన మహమ్మద్ షమ్మీరను సన్మానించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు

- పదవ తరగతి మార్క్స్ జీవితానికి తొలి వెలుగు లాంటిది అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో మహమ్మద్ అజీమ్ పాషా, మైరూన, దంపతులకు జన్మించిన మహమ్మద్ సమీరా ఇటీవలే రాసిన ఎస్ఎస్సి పబ్లిక్ ఎగ్జామినేషన్లో టెన్ బై టెన్ సాధించిన మహమ్మద్ శమీరాను జాతీయ మానవ హక్కుల అన్యాయ సేవా సంఘం అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ కమిటీ సభ్యులతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్సి పబ్లిక్ ఎగ్జామినేషన్లో 10/10 సాధించడము ప్రభుత్వ పాఠశాలలో చదివి 100% మార్కులు సాధించడం బాసరలో ట్రిబుల్ ఐటీలో సీట్ సాధించడం తొర్రూరు డివిజన్ కాకుండా జిల్లాకే గర్వకారణమని అన్నారు, పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి జీవితంలో తొలి వెలుగు లాంటిదని విద్యార్థులకు సందేశం ఇచ్చారు, ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని విద్యార్థులు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ ప్రెసిడెంట్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్ మండల ప్రెసిడెంట్ ఉమేష్, జిల్లా ఎన్విరాన్మెంట్ గొల్లపల్లి మహేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ వేర్పుల మహేష్, జిల్లా కమిటీ మెంబర్ గారే వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు,

# మహా చక్ర శరత్ కాల మహోత్సవం - పూర్ణాహుతి కార్యక్రమంలో పాలుగోన మంత్రి ఎరబెల్లి





జనగామ జిల్లా కొడకండ్లలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శ్రీ మహా చక్ర శరత్ కాల మహోత్సవం - పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మంత్రి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజలు చేశారు. మంత్రికి పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికి, ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొడకండ్లలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో జరుగుతున్న శ్రీ మహా చక్ర శరత్ కాల మహోత్సవం - పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. అమ్మ వారి దయతో సీఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. సీఎం కెసిఆర్ గారి నాయకత్వములో దేశం రాష్ట్రం లాగే, అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# బహుజన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే

- 16వ వర్ధంతి మాన్యవర్ కాన్సిరామ్ కు ఘననివాళులు
- బీఎస్పీ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు

ఆదివారం రోజున కాన్సీరామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తుర్కయంజల్ మున్సిపాలిటీ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వదిగల్ల బాబు, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్సిరాం 16 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ దేశంలో 90% వున్న బహుజన జాతులు రాజ్యాధికారం సాధించడమే అహ్ మహనీయుడి అసలైన నివాళులు అని,అహ్ దిశగా తెలంగాణలో అడుగులు వెస్తున బీఎస్పీ అధ్యక్షులు డాక్టర్, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా నిలబడి బీఎస్పీ నీ బలోపేతం చేయాలని అధ్యక్షుడు వదిగల్ల బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజల్ మున్సిపాలిటీ బీఎస్పీ ఉపాధ్యక్షులు మెతరి కుమార్,కోశాధికారి పట్నం రమేష్ కురుమ, కార్యదర్శులు భూతం రమణ,జంతుకా సైదులు,కమ్మగుడ సెక్టార్ అధ్యక్షులు లపంగి రాజు,రాగాన్న గూడ సెక్టార్ ఉపాధ్యక్షులు శ్రీను,10వ వార్డ్ అధ్యక్షులు మేతరి శ్రీకాంత్ గారు,వార్డ్ సెక్రెటరీ గుడ్ల వినోద్ ,బీఎస్పీ నాయకులు యదయ్య తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత ఖాతాలను ఫ్రీజ్ చేయడం సరికాదు.

- లబ్ధిదారుడే డ్రా చేసుకునేలా అవకాశం కల్పించాలి.
- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.
- తొర్రూర్ మండలం అమ్మపురంలో జిఎంపిఎస్ నాయకులకు సన్మానం.



గొల్ల కురుమలకు నగదు బదిలీకి ఒప్పుకున్న ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేయడం సరికాదని.. వ్యక్తిగత ఎకౌంట్లో నుండి లబ్ధిదారుడే డబ్బులు డ్రా చేసుకునే అవకాశం కల్పించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలం అమ్మాపురం గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం పోరాటాలతో ప్రభుత్వ దిగివచ్చి నగదు బదిలీకి ఒప్పుకోవడంతో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం గ్రామ సొసైటీ అధ్యక్షుడు పల్లె బీరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బొల్లం అశోక్ మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం జీఎంపిఎస్ అని ఆయన అన్నారు. గొర్రెల మేకల పెంపకం వల్లనే సంగం రెండు సంవత్సరాల నిర్వి రామ పోరాటం వల్లనే రాష్ట్ర ప్రభుత్వ దిగివచ్చి నగదు బదిలీకి ఒప్పుకుందని అన్నారు. ఈ నగదు బదిలీ పథకాన్ని ఒక్క మునుగోడుకే పరిమితం చేయకుండా రాష్ట్రమంతట అమలు చేయాలని అన్నారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకం కాస్త పక్కదారి పట్టకుండా నగదు బదిలీ ఒప్పుకున్న ప్రభుత్వం లబ్దిదారుల వ్యక్తిగత ఖాతాలను ఫ్రీజ్ చేసి గొర్రెల కాపరులను ఆందోళనలకు గురిచేయడం సరికాదని.. ఈ నగదు బదిలీ వల్ల గొల్ల కురుమలు మాత్రమే అభివృద్ధి చెందేలా లబ్ధిదారుల వ్యక్తిగత అకౌంట్ల నుండి లబ్ధిదారుడేలా డబ్బులు డ్రా చేసుకునే అవకాశం కల్పించకపోతే ఆదాడు జరిగిన అవకతవకలే ఇప్పుడు జరిగే ప్రమాదాలు లేకపోలేదని ఆయన అన్నారు. గొర్రెల పంపిణీ పథకం ఎన్నికల కోసమే కాకుండా... గొల్ల కురుమల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, మండల కార్యదర్శి ఎద్దు ఐలయ్య, చేను రామకృష్ణ, గ్రామ పెద్దగొల్ల మద్దెల రాజు, బట్ట మేకల కొమురయ్య, ఉడుత వెంకన్న, మద్దెల సంతోష్, కొమురయ్య, సురేష్, యు. రమేష్, సైదులు, కృష్ణమూర్తి, కుమార్, రజిని, నక్క బిక్షం, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్...



వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్ లో తెరాస గ్రామ పార్టీ అధ్యక్షుడు మార్త.రాజశేఖర్, నూతనంగా ఏర్పాటు చేసిన మహేశ్వరి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ సుంకరి.మనీషా శివకుమార్, ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ తెరాస అధ్యక్షుడు పోగుల.సంజీవ,తెరాస నాయకులు చక్క.రమేష్,బొజ్జం.తిరుపతి,రవి,వెంకన్న,కోటేశ్వర్,రాజారాం,ఎండీ,అమ్జాద్,బొంత.రవి,పూర్ణ,శ్రీకాంత్,మహేష్,పూలమ్మ,యశోద,మరియు స్థానిక తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి




మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లింగ్య తండ (బి )గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న మాలోత్ సునీల్ (25) అనే వ్యక్తి దసరా పండుగ కావడంతో తన స్వగ్రామమైన లింగ్య తండా కు వచ్చాడు ఈ క్రమంలో పండగ సందర్భంగా గ్రామం లో కబడి క్రీడలను నిర్వహించారు. సునీల్ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తనదైన శైలితో ఆటలో ప్రతిభని కనబరిచి తన జట్టుకు విజయం సాధించగా శనివారం కొంత నగదును బహుమతిగా బహుకరించారు. అదే రోజు రాత్రి సునీల్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. శనివారం రాత్రి స్నేహితులతో కలిసి మద్యం సేవించి కాంగ్రెస్ పార్టీ గద్దె పైన కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని కొంతమంది స్నేహితుల్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఒంటిపై అక్కడక్కడ కొరికిన గుర్తులు దెబ్బలు ఉండడంతో ఇది రాజకీయంగా స్నేహితుల చేసిన హత్యన, నిజంగా విద్యుత్ షాక్ తోనే మరణించాడ అనే కోణంలో పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఇది ముమ్మాటికీ హత్యేనని ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నేతలు నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు

# జర్నలిస్ట్ మిత్రులారా - ఒక్కసారి ఆలోచించండి...
# అక్రిడేషన్ కార్డ్ లు ఇవ్వడం లో నానుచుడు ఎందుకు..?

**ఇదిఎవరి వైఫల్యం..**

పాత అక్రిడిటీయేషన్ కార్డుల గడువు ముగిసి మూడు నెలలు దాటినా కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేయకపోవడం ఏమిటి మొదటి విడతగా కొన్ని కార్డులు మాత్రమే జారీ చేసి చేతులు దులుపుకొన్న అధికారులు నేటికి కొత్త అక్రిడిటీయేషన్ కార్డుల ఉసురు లెదు. రెండో విడతగా కమిటీ సభ్యుల నుండి కాని డి .పి .ఆర్ ఓ కార్యాలయం నుండి గాని ఎటువంటి సమాచారం లేదు . అక్రిడేషన్ కార్డులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఇవ్వడం నిరంతర ప్రక్రియ అని ఒక వైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పౌర సమాచార, సంబంధాల శాఖ కార్యాలయం తెలుపుతున్నప్పటికీ మహబూబాబాద్ జిల్లా డిపిఆర్ఓ,అక్రిడేషన్ కమిటీ సభ్యుల నిర్లక్ష్యం వలన నేటికీ రెండవ విడతగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయుటకు కమిటీ సమావేశం జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతున్న స్పష్టమైన సమాచారం జర్నలిస్టుల కు అందకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అనోట ఈ నోట మేము కమిటీ సభ్యులం అని చెప్పుకొనే కొందరు వ్యక్తులు సొంతంగా 35 కార్డులకు డబ్బులు తీసుకున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరొకరు తాను చెప్పిన 20 కార్డులు మరొకరు నేను కమిటీ మెంబర్ ని నేను చెప్పిన వారికి ఇవ్వాలని తను కోరుతున్నట్టు సమాచారం, మరొక కమిటీ మెంబర్ నేను తక్కువనా నాకు 15 కార్డులు కావాలి.నా వారు ఉన్నారని తను కోరుతున్నట్లు సమాచారం. ఇలా కమిటీ సభ్యులు మాత్రమే వాళ్లకు సంబంధించిన వ్యక్తులకు కార్డులు ఇచ్చుకుంటున్నట్లు సమాచారం ఒక వ్యక్తి ఏకంగా నేను అప్లై చేసిన వారి లిస్ట్ అని బహిరంగంగా చూపిస్తున్నట్టు మీడియా వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. ఇది ఇలా ఉంటే ఇండిపెండెంట్ సీనియర్ జర్నలిస్టులకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా జీవో అనుగుణంగానే ఇస్తారు.కానీ మహబూబాబాద్ జిల్లాలో అందుకు విరుద్ధంగా ఇండిపెండెంట్ అక్రిడేషన్ కార్డుల విషయం లో కమిటీ సభ్యులు, చెప్పినట్టు మాత్రమే అధికారులు కార్డులు ఇవ్వాలని ఇప్పటివరకు ఇండిపెండెంట్ జర్నలిస్టుల ఫైల్ పెట్టకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇండిపెండెంట్ జర్నలిస్టుల ఫైల్ పెట్టకపోవడంపై అధికారులపై సీనియర్ జర్నలిస్టులు మండిపడుతున్నరు.

గతంలో అక్రిడిటీయేషన్ తీసుకున్నవారి సీనియారిటీ ఉన్న జర్నలిస్టులకు ఇంతవరకు అక్రిడిటీయేషన్ జారీ చేయలేదు. అసలు సీనియర్ జర్నలిస్టులు పనిచేస్తున్న కొత్తగా వచ్చిన జూనియర్ జర్నలిస్టులకు మాత్రమే అక్రిడేషన్ కార్డులు మంజూరు కావడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.




ఇది డిపిఆర్ ఓ వైఫల్యమా, లేక కమిటీ వైఫల్యమా, లేక యూనియన్ సంఘాల వైఫల్యమా, లేక జర్నలిస్టుల వైఫల్యమా... వైఫల్యం ఎవరిదో అర్థం కావడం లేదు.. జిల్లా నుండి స్టేట్ వరకు యూనియన్ సంఘాలు జర్నలిస్టుల సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది.జిల్లాలో ఉన్న యూనియన్ నాయకులు తమ పరిధికె పరిమితమై,స్వంత పనులలో నిమగ్నమయ్యారు. వాట్సాప్ గ్రూపులలో భజనలు చేస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే వారు లేరు కాబట్టి మనకు మనమే ముందుకు అడుగేయక తప్పనిపరిస్థితి అక్రిడిటీయేషన్ కోసం ఉద్యమం చేసే పరిస్థితి ఏర్పడింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టుల అక్రిడిటీయేషన్ సాధన కోసం మిత్రులందరం సమిష్టిగా డిపిఆర్ ఓ కార్యాలయ ముట్టడి చేద్దాం.. రాండి పోరాటానికి చేయిచేయి కలపండి ఐక్యంగా ముందుకు సాగుదాం మన అక్రిడిటీయేషన్ మనమే సాదించుకుందాం..

# పెద్దవంగర మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం కు శంకుస్థాపన

- మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ డివిజన్ పెద్దవంగర మండల తహశీల్దార్ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు
- జిల్లా కలెక్టర్ శశాంక...స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్:



- కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మత చిచ్చులు పెడుతున్నాయి. తెలంగాణ ప్రజలు వాటిని తిప్పి కొట్టాలి.
- తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా? ప్రజలు గమనించాలి.
- కేంద్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని చూస్తున్నది. మీటర్లు పెట్టనిద్దమా?
- తెలంగాణ రాష్టంలో అభివృద్ధిని చూసి దేశం మొత్తం కెసిఆర్ పెట్టిన జాతీయ పార్టీ ని ఆహ్వానిస్తుంది.
- తెలంగాణ తరహా పథకాలు తమ తమ రాష్ట్రాల్లో అమలు కావాలని ఆయా రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారు
- తెలంగాణ వచ్చాకే, పెద్ద వంగరకు తగిన గుర్తింపు, గౌరవం దక్కాయి
- గతంలో ఒక్కో పనికి ఒక్కో ప్రాంతానికి పెద్ద వంగర ప్రజలు వెళ్లాల్సి వచ్చేది
- ఇవ్వాళ పెద్ద వంగరను మండల కేంద్రం చేసుకున్నాం
- రాష్టంలో మొదటిసారిగా ఇక్కడే తహ శిల్దార్ కార్యాలయాన్ని కోటి రూపాయల తో నిర్మించుకుంటున్నాం
- ఎంపిడిఓ కార్యాలయాన్ని కూడా ఇక్కడే నిర్మింప చేద్దాం
- ఇందుకు స్థలాన్ని ఇచ్చిన దాతలకు ధన్యవాదాలు. భవనానికి నిధులు ఇచ్చిన కలెక్టర్ గారికి అభినందనలు!
- రాష్ట్రం నుండి పెద్ద వంగర దాకా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నది
- రాష్ట్రం దేశానికి ఆదర్శంగా మారింది
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన కెసిఆర్ దేశానికి అవసరమని ప్రజలంతా భావిస్తున్నారు
- తెలంగాణ మోడల్ అభివృద్ధి ని కోరుకుంటున్నారు
- సీఎం కెసిఆర్ వస్తేనే, దేశం బాగుపడుతుందని ప్రజలు అంటున్నారు
- కెసిఆర్ వల్లే కాంగ్రెస్, బీజేపీ ల పీడ విరగడ అవుతుందని భావిస్తున్నారు
- అందుకే సీఎం కెసిఆర్ టీఆరెఎస్ ను జాతీయ స్థాయికి విస్తరించారు
- కెసిఆర్ ను మనమంతా అహ్వానిద్దాం
- ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలను ప్రజలకు వివరించారు
- అనంతరం పెద్ద వంగర మండలంలోని 107 డ్వాక్రా మహిళల స్వయం సహాయక సంఘాలకు 6కోట్ల రూపాయల బ్యాంక్ లింకేజ్ రుణాలను సంబంధిత మహిళలకు మంత్రి, జిల్లా కలెక్టర్ కలిసి అందచేశారు.

# మృతుని పాడేను మోసిన ముక్కెర తిరుపతిరెడ్డి....



జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామంలో గుండెపోటుతో మరణించిన కర్ణాకర్ కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు, సామాజిక సేవకులు, ఆపద్బాంధవులు, జనగామ నియోజకవర్గ ముద్దు బిడ్డ ముక్కెర తిరుపతిరెడ్డి పరామర్శించి, వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి,ఆ కుటుంబానికి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు.మృతుని అంత్యక్రియలకు తరలింపులో భాగంగా ముందుండి పాడేను మోసి, తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ అంత్యక్రియలో దబ్బగుంటపల్లి సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాపాక రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మల్లారెడ్డి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు....

# వింత ఆకారంలో జన్మించిన గొర్రె పిల్ల



డోర్నకల్ పట్టణ కేంద్రంలోని యాదవ నగర్ లో కేశబోయిన లింగస్వామి అనే రైతు పెంచుకుంటున్న గొర్రెకు ఆదివారం వింత ఆకారంతో గొర్రె పిల్ల జన్మించింది. ఎనిమిది కాళ్లు, నాలుగు చెవులు, రెండు దేహాలు, ఒక తల, తో జన్మించింది. వింత గొర్రె పిల్లను చూసేందుకు చుట్టుపక్కల ప్రజలు తరలివచ్చారు. జన్మించిన కొద్ది సేపటికే మరణించడం జరిగింది.

# పలువురికి ఆర్థిక సహాయం అందించిన నెహ్రూ నాయక్



మండలం మన్నెగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ బోడ వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఇటీవల అనారోగ్యంతో అదే గ్రామానికి చెందిన వేమిశెట్టి శ్రీను మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు,టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కొండపల్లి రఘురామ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు డి ఎస్ జగదీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు అనంతుల ఉపేందర్ గౌడ్, రాజ్ పుత్, నరసయ్య, తదితరులు ఉన్నారు

# మునుగోడు కు బయలుదేరిన పశ్చిమ నియోజకవర్గ నాయకులు

మునుగోడు ఉపఎన్నిక సందర్భంగా చందూరు మున్సిపాలిటీ 08,10 వార్డుల ఇంఛార్జిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వ్యవహరిస్తున్న నేపథ్యంలో అక్కడ చేపట్టాల్సిన ప్రచార సరళిపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులతో చర్చించి, అనంతరం ఆయన నాయకత్వంలోని ప్రచార బృందం మునుగోడు బయల్దేరింది.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com